జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
శుక్రవారం 10 జనవరి 2025 www.prajajyothinews.com


## పోలీసుల సేవలు ప్రజలకు
# మరింత చేరువ కావాలి

- రామగుండం కమిషనర్ ఎం. శ్రీనివాస్
- రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల పనితీరుపై క్యూ ఆర్ కోడ్ తో ప్రజాభి సేకరణ



# తాండూర్ లో పర్యటించిన కలెక్టర్



బెల్లంపల్లి, జనవరి 09(ప్రజాజ్యోతి) జిల్లాలో విద్యా రంగ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండలం మాదారంలోని సింగరేణి పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను మండల తహశిల్దార్ ఇమ్రానాఖాన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. స్టోర్ రూమ్, కిచెన్, తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచినందున విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం



## కాంగ్రెస్, బిజెపి నాయకులు గ్రా మాల్లోకి రావాలంటే భయ ప డు తున్నారు

- మాజీ మంత్రి జోగు రామన్న.



## పోలీసుల పనితీరును
# ఆన్ లై న్ లో తెలియజేయాలి

- జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్
- సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ
- పోలీసుల పనితీరుపై ప్రజాభి ప్రాయం సేకరణ
- ఐదు అంశాలపై ప్రజలు అభి ప్రాయం తెలియజేయవచ్చు



# తాండూర్ లో పర్యటించిన కలెక్టర్










**బెల్లంపల్లి, జనవరి 09(ప్రజాజ్యోతి)**
జిల్లాలో విద్యా రంగ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండలం మాదారంలోని సింగరేణి పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను మండల తహశిల్దార్ ఇమ్రానాఖాన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. స్టోర్ రూమ్, కిచెన్, తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచినందున విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. విద్యార్థినులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు, కూరగాయలు, ఇతర సరుకులను నేలపై ఉంచకూడదని హితవు పలికారు. బ్లాక్ బోర్డ్ పై విద్యార్థుల చేత సమాధానాలు రాయించి వారి మెదస్సును పరిశీలించారు. కలెక్టర్ వెంట సంబందిత అధికారులు ఉపాధ్యాయులు ఉన్నారు.

# బిజేపీ పార్టీ కట్టుబడి పని చేయాలి

## జిల్లా ఎన్నికల సంయోగి బద్దం. లింగారెడ్డి రెండవ సారి ఎన్నికైన మండల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేత




**మంచిర్యాల ప్రతినిధి... జనవరి 9..ప్రజాజ్యోతీ**

బిజేపీ పార్టీ బలోపేతానికి కట్టుబడి పని చేయాలని చేయాలని మంచిర్యాల జిల్లా బిజెపి ఎన్నికల సంయోగి (ఎన్నికల రిటర్నింగ్ అధికారి) బద్ధం.లింగా రెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బిజెపి పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గతం లో పార్టీ నిబంధనలు,క్రమశిక్షణ తో పని చేసిన మండల అధ్యక్షులకు గుర్తింపు తో రెండవసారి కూడా మండలాల బాధ్యత ను కేటాయించడం జరుగుతుందన్నారు. అనంతరం గతం నుండి మండల అధ్యక్షులుగా పనిచేసిన వారిని ఏకగ్రీవంగా రెండవసారి మండల అధ్యక్షులుగా ఎన్నుకొని నియామక మంత్రాలను అందజేశారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూర్ దూడపాక. భరత్ కుమార్, బెల్లంపల్లి టౌన్ దార .కళ్యాణి, భీమిని కొంక. సత్యనారాయణ, నేన్నెల అంగలి .శేఖర్, వేమనపల్లి ఏట. మధుకర్, లకు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నస్పూర్ భాజపా అధ్యక్షుడిగా సత్రం రమేష్



**నస్పూర్, జనవరి 9 (ప్రజాజ్యోతి):**భారతీయ జనతా పార్టీ నస్పూర్ పట్టణ అధ్యక్షులుగా సత్రం రమేష్ ను సంస్థ గత ఎన్నికల జిల్లా ఇంచార్జ్ బద్దం లింగారెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా నస్పూర్ పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి మరోసారి నస్పూర్ పట్టణ అధ్యక్షు లుగా నియమించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రం లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం జరిగింది. సంస్థ గత ఎన్నిక్ల ఇన్చార్జి బద్దం లింగారెడ్డి, జిల్లా అధ్యక్షులు రఘు నాథ్ వెరబెల లకు కృతజ్ఞతలు తెలిపారు. నస్పూర్ పట్టణం లో పార్టీని బలోపేతం చేస్తానని, పట్టణ ప్రజల తరపున ప్రజా సమస్యలపై పోరాటం ఎల్లవేళలా చేస్తానని తెలిపారు.

# ఐ ఎన్ టి యు సి సెక్రెటరీగా అనుదీప్



**నస్పూర్, జనవరి 9 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీలోని శ్రీరాంపూర్ సింగరేణి ఏరియా కు చెందిన ఎస్ఆర్పి 3 మైనుకు సంబంధించిన సంఘ అనుదీప్ కు శ్రీరాంపూర్ ఏరియా ఐ ఎన్ టి యు సి సెక్రటరీగా, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జన ప్రసాద్ నియామక పత్రం గురువారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అనుదీప్ మాట్లాడుతూ.. కార్మికుల కోసం అనుక్షణం కార్మికుల సంక్షేమ వైపు ఉంటానని అనుదీప్ తెలియజేయడం జరిగింది.

# జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జనవరి 09( ప్రజా జ్యోతి**



కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం ఇందాని ఎక్స్ రోడ్ జిన్నింగ్ మిల్లులో గురువారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మిల్లులోకి పత్తి లోడుతో వచ్చిన వాహనానికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని వాహనంలోని పత్తితో పాటు మిల్లులోని పత్తి దగ్ధమైంది. గమనించిన కార్మికులు వెంటనే పత్తి కాలుతున్న వాహనాన్ని మిల్లు నుంచి దూరంగా పంపించారు. మిల్లులో కాలిపోతున్న పత్తిని ఆర్పేందుకు ప్రయత్నించారు

# మాస్క్ ధరించి వ్యాధుల నుండి రక్షణ పొందాలి

**- జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీష్‌రాజ్**



**నస్పూర్, జనవరి 9 (ప్రజాజ్యోతి):** మాస్క్ ధరించి బ్యాక్టీరియాల ద్వారా వ్యాప్తి చెందే అనేక రకములైన వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీష్‌రాజ్ తెలిపారు. హెచ్.ఎం.పి. వి. వైరస్ వ్యాప్తి నియంత్రణపై ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న హెచ్. ఎం. పి. వి. వైరస్‌కు సంబంధించి జిల్లాలో ఎలాంటి కేసులు నమోదు కాలేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని తెలిపారు. హెచ్.ఎం.పి. వి. వైరస్ సోకినట్లయితే సాధారణంగా దగ్గు, జ్వరము, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయని, వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్న వారిలో బ్రాంకైటిస్ నిమోనియా వంటి సమస్యలకు దారి తీయవచ్చని తెలిపారు. సాధారణంగా వైరస్ సోకిన 3 నుండి 6 రోజులలో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని, పిల్లలు, వృద్ధులు రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి వ్యాపిస్తుందని తెలిపారు. వైరస్‌ను నివారించేందుకు శుభ్రత పాటించాలని, తరుచూ సబ్బుతో కనీసం 20 సెకండ్ల పాటు చేతులను శుభ్రపరుచుకోవాలని, దగ్గు, తుమ్ముల సమయంలో నోటికి రుమాలు / టవల్ / టిష్యూ పేపర్‌ను తప్పకుండా అడ్డు పెట్టుకోవాలని, రద్దీగా ఉండే ప్రదేశాలలో భౌతిక దూరం పాటించాలని, ఇంట్లో వెంటిలేషన్ అధికంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉన్నట్లు యితే ఇంట్లో ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సరైన మోతాదులో త్రాగునీరు, పౌష్టికాహారం తీసుకోవాలని, జిల్లాలోని 17 ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, మాతా శిశు సంరక్షణ, జిల్లా ఆసుపత్రి, సింగరేణి ఆసుపత్రులలో ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1 వేయి 43 పడకలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఐ.సి.యు., వెంటిలేటర్ పడకలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ఆసుపత్రిలో తగిన సౌకర్యాలు కల్పించడం జరిగిందని, అత్యవసర పరిస్థితుల లో 108 అంబులెన్స్ 18 వాహనాలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులకు సూచనలు జారీ చేయడం జరిగిందని, జిల్లాలో కళాజాత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితులలో సమీపంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు పొందాలని, ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవలసిన అవసరం లేదని, జిల్లాలో ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఎపిడమాలజిస్ట్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి





## రామగుండం కమిషనర్ ఎం. శ్రీనివాస్

## రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల పనితీరుపై క్యూ ఆర్ కోడ్ తో ప్రజాభి సేకరణ

**మంచిర్యాల ప్రతినిధి.. జనవరి 9.. ప్రజాజ్యోతి.** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పోలీసుల పనితీరుపై ప్రభుత్వం పోలీసు సేవలపై క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరణ చేపట్టిందని రామగుండం కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. గురువారం రామగుండం కమిషనరేట్ లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్యూ ఆర్ కోడ్ ను డిజిపి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం లో పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా పోలీసు సేవలపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. మంచిర్యాల జోన్ పరిధిలో క్యూఆర్ కోడ్ కు సంబంధించిన పోస్టర్లను పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించి సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు కంటే తక్కువ కాకుండా పోస్టర్ ఎ 3 సైజులో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ లోకి ప్రవేశించిన ప్రతి పౌరుడికి కనిపించేలా పోస్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. క్యూఆర్ కోడ్ పోస్టర్లు చెదిరిపోకుండా బాధ్యత వహించాలన్నారు. స్టేషన్ తనిఖీ చేసే సమయంలో ఫీడ్బ్యాక్ పోస్టర్లు కనిపించేలా అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు, ఫిర్యాదు దారులకు, జన సమీకరణ, ప్రధాన కూడళ్ల వద్ద క్యూఆర్ కోడ్ పోస్టర్లు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజలు ఫిర్యాదుదారులు బాధితులు తమ అభిప్రాయాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా సమర్పించే విధానాలను సోషల్ మీడియా వేదికల ద్వారా డిసిపి, ఏసిపి సర్కిల్ పరిధిలో ఉన్న ప్రతి పోలీసు అధికారి క్యూఆర్ కోడ్ ను డైరెక్ట్ లింకుతో అప్డేట్ అప్లోడ్ చేసుకోవాలన్నారు. క్యూఆర్ కోడ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఫిర్యాదులు, పిటిషన్, ఎఫ్ ఐ ఆర్, ఫైర్, ఈ చాలన్, ట్రాఫిక్ ఉల్లంఘనలు, పాస్పోర్ట్, ధ్రువీకరణ అంశాలపై ప్రజలు వారి అభిప్రాయాలు ఫీడ్బ్యాక్ తెలియజేయడానికి తెలియజేసేలా అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ప్రతాప్ సురేందర్ సి. ఆర్. బి ఇన్స్పెక్టర్లు సతీష్, ఇన్స్పెక్టర్లు రవీందర్ చంద్రశేఖర్, కృష్ణ, శ్రీధర్, ఐటీ ల్యాండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ ఐ దామోదర్, సీసీ హరీష్, ఐటీ కోర్ రాము, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ( టి పి ఏ) డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 09(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ శ్రీ కుమార్ దీపక్ ఐఏఎస్ తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ (టి పి ఏ) నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి పి ఏ జిల్లా అధ్యక్షులు, అడ్వకేట్ %ద% సైకాలజిస్ట్ రంగు వేణు కుమార్ తమ అసోసియేషన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలను కలెక్టర్ కి తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజాభివృద్ధికి సైకాలజిస్టుల పాత్ర ఎంతో విలువైనదని, సమాజంలోని మానసిక రుగ్మతలు తొలగించడానికి, విద్యార్థిని విద్యార్థులలో మానసిక సామర్థ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, జీవన నైపుణ్యాలను పెంచడానికి, అదేవిధంగా పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించడానికి, ఉత్తమ ఫలితాలను సాధించడానికి, మరియు యువతకి గొప్ప వ్యక్తిత్వాన్ని అలవర్చుకునేందుకు సైకాలజిస్టుల సేవలు అవసరమని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుమన చైతన్య, వైస్ ప్రెసిడెంట్ రజిత, గౌరవ సలహాదారు యోగేశ్వర్, మరియు సైకాలజిస్ట్ సృజన మోహన్, తాళ్లపల్లి కవిత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ ఉద్యోగవకాశాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**నస్పూర్, జనవరి 9 (ప్రజాజ్యోతి):**తెలంగాణ ఓవర్సీ స్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ, ఫ్యాక్టరీల శాఖకు చెందిన ప్రభుత్వ ఆమోదిత నియామక సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యం కలిగిన బస్ డ్రైవర్లకు జర్మనీలో పని చేసే అవకాశం కల్పించడం జరిగిందని, అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి పూర్తి చేసి కనీసం 2 సంవత్సరాల ప్రాచీనత కలిగిన హెవీ మోటార్ వెహికల్ లైసెన్స్ కలిగి ఉండాలని, 24-40 సం?ల వయస్సు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు జర్మన్ భాషలో ఎ 2 స్థాయి నైపుణ్యాన్ని సాధించాలని, నైపుణ్యాన్ని పొందేందుకు టామ్‌కామ్ సంపూర్ణ జర్మన్ భాషా శిక్షణ అందిస్తుందని తెలిపారు. న్లైన్‌లో డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్ టామ్కామ్ డాట్ తెలంగాణ డాట్ గౌట్ డాట్ ఇన్ ఆన్లైన్ వెబ్సైట్